క్లుప్తంగా

మొక్కల పెంపకంలో మెళకువలు పాటించాలి

టేకులపల్లి: మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు మెళకువలు తెలుసుకోవాలని ఇల్లెందు ఏడీఏ గుగులోత్ లాల్‌చంద్ నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం బేతంపూడి స్టేజీలో ఉన్న లోహిత శ్రీ కూరగాయల నర్సరీని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణలో ఉన్న 40 మంది దేశీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా దేశీ సభ్యులకు నర్సరీలో పెరుగుతున్న మొక్కలను, వాటి ఎదుగుదలకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రవి, ఫెసిలిటేటర్ జి దేవిడ్‌జయపాల్‌రావు, రంజిత్, దేశీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

కొత్తగూడెంఅర్బన్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదివాసీ సంఘాల నేత, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎఫ్‌సీఐ గోదాం, ఎస్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదురుగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

డిప్యూటేషన్‌పై హెచ్‌ఎం



రామారావు నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న చందు

పాల్వంచరూరల్: మండలపరిధి కిన్నెరసానిలోని గిరిజన క్రీడా ఆశ్రమ పాఠశాలలో ఏడాదికాలంగా విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఎం ఎల్.రామారావు అనారోగ్యం కారణాలతో అశ్వాపురం మండలానికి డిప్యూటేషన్‌పై వెళ్లగా ఆయన స్థానంలో అక్కడి హెచ్‌ఎం ఎస్.చందు కిన్నెరసానికి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఈమేరకు గురువారం చందు బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయులు స్వాగతం పలికి, డిప్యూటేషన్‌పై వెళ్తున్న రామారావుకు వీడ్కోలు పలికారు.

ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి

జూలూరుపాడు: ఈ నెల 11న జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ తాళ్లూరి రవి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవి అధ్యక్షతన ఎన్‌డీడీ ప్రోగ్రాంపై టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. సీహెచ్ఓ ఎం.రామక్రిష్ణ, ఎంపీఓ తులసిరామ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు లక్ష్మీ, శకుంతల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి మహిళా కళాశాలలో సదస్సు

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి మహిళా కళాశాలలో 50 ఏళ్ల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని గురువారం సంస్కృతి భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మోరల్ వాల్యూస్ ఆఫ్ ఉపనిషత్తులు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ వివేకానంద కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ లాంగ్వేజెస్ భవన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.సురేష్ హాజరై ప్రసంగించారు. ప్రిన్సిపాల్ సీహెచ్.శారద, అధ్యాపకులు ఎం.పద్మాంజలి, పి.స్వప్న పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న సీఐ శ్రీలక్ష్మీ

జూలూరుపాడు: మండలంలోని భోజ్యాతండా పంచాయతీ పుల్లుడుతండాకు చెందిన శాంతి ఇటీవల ప్రమాదంలో గాయపడగా జేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సీఐ శ్రీలక్ష్మీ నిత్యావసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ నిర్వాహకుడు ఇడుపుల రాజు, గడిదేశి కరుణాకర్, కానిస్టేబుల్ గాంధీ ఉన్నారు.

అయోధ్య మృతి తీరని లోటు

జూలూరుపాడు: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య మృతి పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. గురువారం పార్టీ మండల కమిటీ అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్‌కె.నాగుల్‌మీరా, యల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం, యాసా రోశయ్య, గుండెపిన్ని మధుసూదన్‌రావు, వెంకటేశ్వర్లు, అనుమల్ల అశోక్, ఎస్‌కె.చాంద్‌పాషా, చెరుకుమల్ల రాజేశ్వరరావు, లచ్చయ్య, సామేలు, సతీష్, రాఘవేంద్రరావు, వీరయ్య పాల్గొన్నారు.

రాఖీలు చూపిస్తున్న నిర్వాహకుడు



వివిధ డిజైన్లలో..



చిన్నారుల కోసం..



గిరాఖీ మొదలైంది..

రక్షాబంధన్ సందడి షురూ

- అనురాగం, అనుబంధాల రాఖీ
- కిటకిటలాడుతున్న దుకాణాలు
- ఆకట్టుకుంటున్న రాఖీల డిజైన్లు



రాఖీల దుకాణాల వద్ద మహిళల సందడి..



కొత్తగూడెంటౌన్/ పాల్వంచరూరల్: అన్నాచెల్లెలు, అక్కాదమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కులమత, ప్రాంతీయ బేధాలు లేకుండా అందరూ వేడుకగా రాఖీ పండుగను ఆనందంగా జరుపుకుంటారు. అనుబంధాలకు ప్రతీకైన రక్షాబంధన్ పండగ సందడి మొదలైంది. శనివారం రాఖీ పండగను పురస్కరించుకుని వారం ముందుగానే సోదరులకు రాఖీలు కట్టాలని, దూరంగా ఉంటున్న వారికి పోస్టులో పంపించాలని రాఖీలు కొనుగోలు చేపట్టారు. అందుకు తగినట్టుగా వివిధ అకృతుల్లో ఆకట్టుకునే రాఖీలు కూడా దుకాణాల్లో లభించడంతో వాటికి గిరాఖీ పెరిగింది. మార్కెట్‌లో రాఖీల విక్రయాలకోసం వ్యాపారులు ప్రత్యేకంగా ఏర్పాట్లుచేసి అలంకరించడంతో మహిళలను ఆకట్టుకుంటున్నాయి. తమకు నచ్చిన రాఖీలను కొనుగోలు చేసేందుకు మహిళలు తరలిరావడంతో మార్కెట్‌లలో సందడి వాతావరణం నెలకొంది. ఇదిలా ఉండగా రాఖీ పండుగలకు రాలేని వారు దూరం ప్రాంతాల్లో ఉన్న సోదరులకు రాఖీలను ముందుగానే ఆన్‌లైన్‌లో పంపుతూ సోదరులపై తమ అభిమానాన్ని ఇష్టాన్ని చాటుకుంటారు.

పెరిగిన ధరలు...

గతం కంటే ఈసారి రాఖీల ధరలు పెరిగాయి. గతంలో రూ.5 దగ్గర నుంచి 500 వరకు వివిధ ఆకృతులు కలిగిన ఆకర్షించే రాఖీలు లభించేవి ఇప్పుడు రూ.10 దగ్గర నుంచి వెయ్యి రూపాయల వరకు రాఖీలను వ్యాపారులు విక్రయిస్తున్నారు. 100, 200, 300, 600 వరకు ధరలతో వెండి పూత వంటి వాటితో తయారు చేసిన రాఖీలు అమ్మకాలు జరుగుతున్నాయి. రాఖీల ధరలు ఎంత పెరిగిన చెల్లేళ్లు రాఖీలను విరివిగా కొనుగోలు చేసి రాఖీ కట్టి ఆత్మీయ ప్రేమానురాగలు చాటుకోవాలనుకుంటున్నారు.

ఆకట్టుకునేలా డిజైన్లు ..

మార్కెట్‌లో వివిధ డిజైన్లలో రాఖీలు లభిస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులను ఆకుట్టుకునేందుకు చిన్నారులకోసం బాలగణేష్, చోట భీమ్, టామ్‌జేర్రీ, హీ మ్యాన్, డోరిమాన్, చింట్యాన్ బొమ్మలతో కూడిన రాఖీలు, రాఖీ గడియారాలు మార్కెట్‌లో లభిస్తున్నాయి. మహిళలు ఆకట్టుకునేలా రాఖీలను కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపుతున్నారు. వీటితోపాటు స్వీట్లు, గిఫ్ట్‌ప్యాక్‌లు కొనేందుకు మహిళలు దుకాణాలకు చేరుకోవడంతో మార్కెట్‌లో సందడి వాతావరణం కన్పిస్తుంది.

పల్లెవికాసం బీజేపీతోనే సాధ్యం



ఇల్లెందురూరల్: ఇందిరానగర్‌లో పథకాలను వివరిస్తున్న నాయకులు


ఇల్లెందురూరల్: బీజేపీతో పల్లెలు సమగ్రాభివృద్ధి చెందుతాయని మహాజన సంపర్క్ అభియాన్ మండల ఇన్‌ఛార్జీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు గుగులోత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండలంలోని ఇందిరానగర్‌లో గురువారం గడపగడపకూ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో బిజేపీని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. మండలాధ్యక్షుడు భట్టు రమేష్, నాయకులు రాంచందర్‌నాయక్, శ్రీకాంత్, రాజేష్, సందీప్, నర్సింహారెడ్డి, సతీష్, వీరన్న, పవన్, ఇంద్రకుమార్, రాజు, రజిత్, బాలకిషన్ ఉన్నారు.

చుంచుపల్లి: మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో బీజేపీ మండలాధ్యక్షుడు బలగం శ్రీధర్ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ డోర్ స్టిక్కర్లు అంటించారు. పొన్నగంటి రాజు, బుర్ర సతీష్, రాయుడు నాగేశ్వరరావు, శ్రీను, గొడుగు శ్రీధర్, రమేష్, క్రాంతి, శివ, కృష్ణారెడ్డి, మహేష్, శంకర్, చంద్రమౌళి, జానకిరామ్ ఉన్నారు.

జూలూరుపాడు: కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డా అరుణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్‌లు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేద ప్రజలు, రైతులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నట్లు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు భూక్యా రమేష్, ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, తెల్లం నరసింహారావు, సిరిపురపు ప్రసాద్, ధరావత్ బాల కిషన్, గుగులోత్ రాంబాబు, భూక్యా రవి, సిరిపురపు గోపాల్‌రావు, నర్వనేని కృష్ణ ఉన్నారు.



చుంచుపల్లి: ప్రచారం చేస్తున్న నాయకులు



జూలూరుపాడులో..

'హైపవర్' వేతనాలు అమలుచేయాలి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 32 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని రైటర్ బస్తీ, సివిల్ విభాగాల వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడికి రూ.480 మాత్రమే చెల్లిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నారన్నారు. 12 ఏళ్లుగా కనీస వేతన చట్టానికి సవరణ చేయకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు వార్షిక బోనస్, కుటుంబ సభ్యులకు వైద్యం, వార్షిక సెలవులు, భద్రతల విధానాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇనపనూరి నాగేశ్వరరావు, నిర్మలా, శ్రీనివాస్, శివ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



సింగరేణి(కొత్తగూడెం): జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



టేకులపల్లి: నిరసన తెలుపుతున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆయా గనులు, డిపార్ట్‌మెంట్ల హెచ్‌వోడీలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజు, ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్, పీతాంబరరావు మాట్లాడుతూ... కారుణ్య నియామకాలు ప్రతీ నెల నిర్వహించాలని, సొంతింటి కలను నెరవేర్చాలని, ఇన్‌కమ్ టాక్స్ రద్దుచేయాలని, భూగర్భగనులు మూతబడే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో కొత్త బావులను సింగరేణి సంస్థ నడిపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు. నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అల్బర్ట్, బి.రాజేశ్వరరావు ఉన్నారు.

టేకులపల్లి: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కోయగూడెం ఓపెన్ కాస్టులో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేటీసీ పిట్ సెక్రటరీ కోనూరు సత్యనారాయణ, డిప్యూటీ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, మెడికల్ అటెండెన్స్ రూల్స్‌ను మార్చాలని, జూలై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాలకు సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అజ్మీర ఉపేందర్, బాసు, ఇంచార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ సమస్యతో వ్యక్తి మృతి

సుజాతనగర్: కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పాత నిమ్మలగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం మేరకు.. గ్రామానికి చెందిన పిల్లి రాములు(42) కొంత కాలంగా కిడ్నీ, తలసేమియా వ్యాధులతో బాధపడుతున్నాడు. ఈ మేరకు పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా రాములుకు సీపీఐ మండల కార్యదర్శి కొమారి హనుమంతరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు

ఇల్లెందురూరల్: ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కొమరారం పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కుర్సం రాము కుటుంబానికి పలువురు గురువారం ఆర్థికసాయం అందించారు. పంచాయతీ కార్యదర్శులు అందించిన నగదును ఎంపీడీవో ధన్‌సింగ్, ఇఫ్టూ అనుబంధ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సహాయాన్ని నాయకులు సామేలు, రావెళ్ల మోహన్‌రావు, ఆజ్మీర శ్రీను, సపావత్ వెంకన్న, మోతీలాల్, మాలు తదితరులు అందించారు.

హక్కులపై అవగాహన అవసరం..



ఇల్లెందు: మొక్కలు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి కీర్తిచంద్రిక రెడ్డి

ఇల్లెందు: పౌరులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన అవసరమని న్యాయమూర్తి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి అన్నారు. గురువారం ఇల్లెందు కోర్టు ఆవరణలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హక్కులు తెలిస్తే పని చేసే చోట వివక్షత, ఆర్థిక అసమానతలు ఉండవని, దీంతో ప్రశ్నించేతత్వం పెరుగుతుందన్నారు. ఆర్థిక స్థోమత లేని క్షక్షిదారులకు న్యాయవాదిని నియమిస్తామన్నారు. అనంతరం పలువురికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, న్యాయవాదులు వెంకటనర్సయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మొక్కలు నాటడాన్ని అలవాటుగా మార్చుకోవాలని న్యాయమూర్తి దేవరపల్లి కీర్తిచంద్రికరెడ్డి అన్నారు. మండలంలోని సుభాష్‌నగర్‌కు చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త చాగంటి కృష్ణమూర్తి 90వ జన్మదినం సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సుభాష్‌నగర్ డివైడర్‌పై 90 మొక్కలు నాటారు. సంఘం ఇల్లెందు అధ్యక్షుడు ఉప్పుగండ్ల రవీందర్, కార్యదర్శి కొమ్మినేని రమేష్, కోశాధికారి జివ్వాజి వేణు, సుమంత్, రాంబాబు, పేరయ్య, సుధాకర్, నేలవెల్లి నర్సింహారావు, నాగేశ్వరరావు ఉన్నారు.

ముమ్మరంగా ఓటరు జాబితా ఆన్‌లైన్



ఓటరు జాబితా ఆన్‌లైన్ చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

ఇల్లెందురూరల్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని 29 పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితా ఆన్‌లైన్ ప్రక్రియ ముమ్మరంగా సాగింది. ఈ మేరకు ఆన్‌లైన్ ప్రక్రియకు గురువారం చివరి రోజు కావడంతో అధికారులు వేగవంతం చేశారు. ఇప్పటివరకు ఉన్న ఓటర్లతోపాటు నూతనంగా చేరిన వారు, మృతుల వివరాల ఆధారంగా తాజా జాబితాను పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా విభజించి సిద్ధం చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు సంబంధించిన జాబితా ఆన్‌లైన్ ప్రక్రియ చేశారు.

కాల్వల్లో సిల్ట్ తొలగించాలి



ఇరిగేషన్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలుపుతున్న నాయకులు

సుజాతనగర్: సింగభూపాలెం ప్రాజెక్ట్ కాల్వల్లో సిల్ట్ తొలగించి, నీరు ప్రవహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతుసంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ కార్యాలయానికి తాళం వేసి గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు కున్సోత్ ధర్మా మాట్లాడుతూ... కాల్వల్లో చెత్తాచెదారం అడ్డుపడి సిల్ట్ తొలగించకపోవడంతో పొలాలకు నీరందడం లేదన్నారు. ఇప్పటికైనా కాలవ్ల్లో చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాట్రాల తిరుపతిరావు, నల్లగోపు పుల్లయ్య, బచ్చలికూర శ్రీను, రైతులు దొడ్డి సత్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, గంగయ్య, కొంపల్లి అయిలయ్య, వెంకన్న పాల్గొన్నారు.

వేడుకలు ఘనంగా నిర్వహించాలి



ఇల్లెందు: మాట్లాడుతున్న జీఎం కృష్ణయ్య

ఇల్లెందు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఉద్యోగులకు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య ఆదేశించారు. ఈ మేరకు గురువారం తన చాంబర్‌లో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ మేరకు ఏరియా జీఎం కార్యాలయంతోపాటు జేకే కాలనీ సీఈఆర్ క్లబ్‌లో పతాకావిష్కరణ, ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు సత్కారం, సింగరేణి స్కూల్ పాఠశాల విద్యార్థులకు మెరిట్ సత్కారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఓటూ జీఎం జాకీర్ హుస్సేన్, డీజీఎం పర్సనల్ తుకారం, అధికారులు గోవిందరావు, గిరిధర్‌రావు, నరసింహరాజు, రవికుమార్, మధుబాబు, నాగరాజు నాయక్, క్రిష్టోఫర్, నరసింహారావు, పులి పూర్ణచందర్ ఉన్నారు.

పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలి

జూలూరుపాడు: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడు పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ మాట్లాడుతూ.. పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి బానోత్ ధర్మా, ఏదులాపురం గోపాలరావు, లింగాల వీరభద్రం, నరేష్, బానోత్ ధన్వంతరావు, సిద్ధు, వెంకటేశ్వర్లు, కేశవరావు, సేవియ్యా, శరత్ బాబు, శాంతి స్వరూప, సుజాత ఉన్నారు.

42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బహుజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టాఫీసు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తాండ్ర వెంకటేశ్వర్లు, మల్లెల రామనాథం, కురిమిళ్ల శంకర్, కాసోజు రామాచారి, శ్రీనివాస్, శ్రీపాద సత్యనారాయణ మీనాక్షి, సాంబయ్య ఉన్నారు.

తల్లి పాలలో సంపూర్ణ పోషకాలు

ఇల్లెందు: తల్లిపాలలో సంపూర్ణమైన పోషకాలు ఉన్నాయని, ప్రతీ బిడ్డకు తల్లిపాటు పట్టించాలని ఇల్లెందులపాడు హెచ్‌వీ సంపూర్ణ అన్నారు. గురువారం ఇల్లెందులపాడు సెక్టార్‌లోని సివిల్ లైన్ ఏరియా, నెహ్రూనగర్ అంగన్‌వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సామూహిక సీమంతం నిర్వహించారు. వారోత్సవాల బ్రోచర్లను ఆవిష్కరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ పరంగిణీ, ఏఎన్ఎం అరుణ, ఉమాదేవి, కరుణ, రేణుక, అంగన్‌వాడీ టీచర్లు సక్కుబాయి, నాగలక్ష్మీ, లక్ష్మీకాంతం,అరుణ, దేవమణి, సుశీల ఉన్నారు.

ఇల్లెందురూరల్: ప్రతీ బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవని ఐసీడీఎస్ సీడీపీవో అరుణకుమారి అన్నారు. మండలంలోని రొంపేడు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ పాఠశాలల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఏసీడీపీవో విజయకుమారి, సూపర్‌వైజర్ కొమురమ్మ, పోషణ అబియాన్ ఇందు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం పట్టణ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లలో తల్లి పాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాత కొత్తగూడెంలోని అంగన్‌వాడీ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు గౌనెమణి, నందిని, వెంకటలక్ష్మీ, పద్మ, వినిత, సరిత, రజిత, బాగ్యలక్ష్మీ, లావణ్య, మనోహరి ఉన్నారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని మధుర బస్తీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్లు ప్రతిభా భారతి, రాజేశ్వరీ, హెల్పర్స్ వెంకటలక్ష్మీ, తదితరులు ఉన్నారు.

సుజాతనగర్: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలోసీతంపేట బంజర గ్రామంలో గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. సీడీపీఓ పద్మశ్రీ, సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్లు శారద కళావతి, నిర్మల, మాధవి, సరస్వతి, పద్మపాల్గొన్నారు.

టేకులపల్లి: తల్లి పాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ టేకులపల్లి ప్రాజెక్టు సీడీపీవో కెఎం.తార అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవ వేడుకల్లో సామూహిక సీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అనురాధ, లక్ష్మీ, యశోదమ్మ, నిర్మల, ఖలీదా, సౌందర్య, సుజాత హెల్పర్ శాంత తదితరులు ఉన్నారు.



కొత్తగూడెంటౌన్: మధురబస్తీలో ర్యాలీ..



ఇల్లెందురూరల్: రొంపెడు సెక్టార్ పరిధిలో..



ఇల్లెందు: బ్రోచర్లు ఆవిష్కరణ..



సుజాతనగర్: సామూహిక సీమంతం..



టేకులపల్లి: సంపత్‌నగర్‌లో..